# జీవశాస్త్ర మూల్యాంకనం

1. ఉపాధ్యాయుడు కొన్ని అభ్యసనానుభవాలను రూపొందించి శిక్షణ లేదా బోధనా లక్ష్యాలు ఎంతవరకు సఫలీకృతమయ్యాయో ఎప్పటికప్పుడు అంచనావేసే విధానానం?

జ. మూల్యాంకం

2. మూల్యాంకనం అనేది అవిరళ ప్రక్రియ. మొత్తం విద్యావ్యవస్థలో భాగమై ఉండి విద్యకు అన్ని లక్ష్యాలతో దగ్గర సంబంధం ఉంటుంది అన్ని పేర్కొన్నది?

జ. కొఠారి కమిషన్

3. కోరిక మార్గంలో విద్యార్థుల వృద్ధిని గురించి సాక్ష్యాలను సేకరించడానికి ఉపయోగపడే సాధనాలు?

జ. మూల్యాంకన విధానాలు

4. విద్యార్థి ప్రవర్తనలో ఎంతవరకు మార్పు తీసుకురాగలమో తెలిపేది?

జ. మూల్యాంకనం

5. వేటిని ఆధారంగా చేసుకుని అభ్యసనానుభవాలను కలుగజేయాలి?

జ. లక్ష్యాలు

6. విద్యార్థుల ప్రగతి ఆధారంగా వారిని ప్రత్యేక కోర్సుల కోసం ఎంపిక చేయడానికి ఉపయోగపడేది?

జ. మూల్యాంకనం

7. విద్యార్థుల ప్రత్యేక యోగ్యతలను నిర్ణయించి, ఉపకారవేతనాలను నిర్ణయించడానికి సహాయపడేవి?

జ. మూల్యాంకన సాధనాలు

8. మూల్యాంకనంలో ఓ భాగమని దేనినంటారు?

జ. పరీక్ష

9. విసయాన్నిగాని, వ్యక్తినిగాని పరిమాణాత్మకంగా అంచనా కట్టడానికి ఉపయోగించే సాధనం?

జ. పరీక్ష

10. పరీక్ష ద్వారా ఏ రంగాన్ని మూల్యాంకనం చేయవచ్చు?

జ. జ్ఞానాత్మక రంగం

11. మూల్యాంకనానికి ఓ ఆకారాన్ని, అధికారాన్ని కల్పించేది?

జ. మాపనం

12. విద్యార్థి వర్తమాన ప్రగతిని అంచనా వేసేది?

జ. మాపనం

13. దేనిలో పరిమాణాత్మక విషయాలను ప్రస్తావిస్తారు?

జ. మాపనంలో

14. విద్యార్థి సమగ్ర మూర్తిమత్వాన్ని గురించి తెలియజేసేది?

జ. మూల్యాంకనం

15. విద్యార్థి సమస్యలకు పరిష్కార మార్గాలను అందించేది?

జ. మూల్యాంకనం

16. విద్యార్థి భూత, భవిష్యత్, వర్తమాన ప్రగతిని అంచనా వేసేది?

జ. మూల్యాంకనం

17. పరీక్షలు నిర్వహించి ఫలితాలు పొందడాన్ని ఏమంటారు?

జ. మాపనం

18. మాపన ఫలితాలకు విలువకట్టడం, ఆఫలితాలపై ఆధారపడి నిర్ణయాలు చేయడాన్ని ఏమంటారు?

జ. మూల్యాంకనం

19. మూల్యాంకనం చేసే ఉద్దేశం, సమయాన్ని బట్టి మూల్యాంకనాన్ని ఎన్ని రకాలు విభజించవచ్చు?

జ. 1. లోప నిర్ధారణ మూల్యాంకనం

2. నిర్మాణాత్మక మూల్యాంకనం

3.సంకలనాత్మక మూల్యాంకనం

20. తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియ ప్రారంభించే ముందు విద్యార్థుల సామర్థ్యం, బలహీనతలను తెలుసుకోవడానికి ఉపయోగించే మూల్యాంకనం?

జ. లోప నిర్ధారణ మూల్యాంకనం

21. బోధనలో తీసుకురావాల్సిన మార్పులను సూచించే మూల్యాంకనం?

జ. లోపనిర్ధారణ మూల్యాంకనం

22. ఓ నిర్ణీత పాఠ్యభాగం బోధిస్తున్నప్పుడు, బోధన పూర్తి కాకుండానే మధ్య లోనే నిర్వర్తించే మూల్యాంకనం?

జ. నిర్మాణాత్మక మూల్యాంకనం

23. ఏ మూల్యాంకనం ద్వారా బోధనా సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడానికి విద్యార్థి అభ్యసనాన్ని అంచెలంచెలుగా తెలుసుకునే వీలుంది?

జ. నిర్మాణాత్మక మూల్యాంకనం

24. యూనిట్ లేదా ప్రాయోగిక పరీక్షలు ఎటువంటి మూల్యాంకనానికి ఉదాహరణలు?

జ. నిర్మాణాత్మక మూల్యాంకనం

25. పాఠ్యభాగం బోధన పూర్తయిన తర్వాత లేదా ఓ టర్మ్ లేదా సంవత్సరం పూర్తయిన తర్వాత నిర్వర్తించే మూల్యాంకనం?

జ. సంకలనాత్మక మూల్యాంకనం

26. విద్యార్థి సాధనపై తుది నిర్ణయాన్ని తెలియజేసేందుకు ఉపయోగపడే మూల్యాంకనం?

జ. సంకలనాత్మక

27. త్రైమాసిక, అర్ధసంవత్సరం, సాంవత్సరీక పరీక్షల ద్వారా ఏ మూల్యాంకనం జరపొచ్చు?

జ. సంకలనాత్మక

28. ఉపాధ్యాయుడు విద్యార్థికి ఎన్ని విధానాల్లో అభ్యసనానుభవాలను కలిగిస్తాడు?

జ. 2 వైషమ్య విధానం గుర్తింపు వైషమ్య విధానం

29. ఏ విధానం ద్వారా పాఠ్యాంశాన్ని అర్థం చేసుకున్న విద్యార్థిలో ఆశించిన మార్పులు కలిగించడానికి చేపట్టే అభ్యసనానుభవాలను నిర్ణయిస్తారు?

జ. వైషమ్య విధానం

30. ఏ విధానంలో ఉపాధ్యాయులు తనను తాను పాఠ్యాంశాన్ని అర్థం చేసుకున్న విద్యార్థిగా భావించి, పాఠ్యాంశాల ద్వారా కలిగే మార్పులను గుర్తించి వాటి ఆధారంగా అభ్యసనానుభవాలను నిర్ణయిస్తారు?

జ. గుర్తింపు విధానం

31. బోధన తరువాత విద్యార్థి ప్రవర్తనలో కలిగే ప్రవర్తనా మార్పులను మాపనం చేయడానికి ఉపయోగించే సాధనాలు?

జ. మూల్యాంకన సాధనాలు

32. దత్తాంశాల ఆధారంగా వ్యాఖ్యానించడం, భావనల వివరణ సూత్రాలు, సిద్ధాంతాల వినియోగం, వ్యక్తులు, సన్నివేశాలు, ప్రదేశాల గురించి వివరించడం, సృజనాత్మక ఆలోచనను ఏ మూల్యాంకన సాధనం ద్వారా పరీక్షించొచ్చు?

జ. వ్యాసరూప ప్రశ్నలు

SAKSHI

33. ఏ మూల్యాంకన సాధనాల ద్వారా రచనాశైలిని, బోధనా శక్తిని, విషయ వివరణ శక్తిని, ఊహాశక్తిని, పరికల్పనలను రూపొందించే సామర్థ్యాన్ని, జ్ఞానాన్ని పరీక్షించొచ్చు?

జ. వ్యాసరూప ప్రశ్నలు

34. ఓ వ్యక్తి తన అభిప్రాయాలను సమగ్రంగా వ్యక్తీకరించడానికి ఏ మూల్యాంకన సాధనాల ద్వారా సాధ్యమవుతుంది?

జ. వ్యాసరూప ప్రశ్నలు

35. మార్కులు ఇవ్వడంలో 'వైయుక్తికత' ఉంటుంది అనే పరిమితి ఉన్న మూల్యాంకన సాధనం?

జ. వ్యాసరూప ప్రశ్నలు

36. 'అదృష్టం' అనే అంశాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉన్నటువంటి మూల్యాంకన సాధనం?

జ. వ్యాసరూప ప్రశ్నలు

37. లక్ష్యాత్మక పరీక్షల ద్వారా సాధించడానికి వీలుపడని బోధనాంశాలను సాధించేందుకు ఉపయోగపడే మూల్యాంకన సాధనాలు?

జ. వ్యాసరూప ప్రశ్నలు

38. ఉపాధ్యాయుల ఉద్దేశాల ఆధారంగా మార్కులు వేటిలో ఇస్తారు?

జ. వ్యాసరూప ప్రశ్నలు

39. కొన్ని పాఠాలకు పరిమితం కాకుండా అన్ని పాఠాల నుంచి ప్రశ్నలు ఇవ్వడానికి వీలయ్యే పరీక్ష ?

జ. లక్ష్యాత్మక పరీక్ష

40. జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యాలకు సంబంధించిన సామర్థ్యాలను పరీక్షించే విధానం?

జ. లక్ష్యాత్మక పరీక్ష

41. జత పరిచే ప్రశ్నలు ఎటువంటి పరీక్షకు ఉదాహరణ?

జ. లక్ష్యాత్మక పరీక్ష

42. ఏ రకమైన పరీక్ష విధానం వల్ల విద్యార్థుల్లో కంఠస్థం చేసే అలవాటు తగ్గించొచ్చు?

జ. లక్ష్యాత్మక పరీక్ష

43. ముద్రణా యంత్రం కనిపెట్టక ముందు నుంచి ఉండే పరీక్షలు?

జ. మౌఖిక పరీక్షలు

44. విద్యార్థి మానసిక ప్రవృత్తికి సంబంధించినవిషయాలను తెలుసుకునే సందర్భంలో ఉపయోగపడేవి?

జ. మౌఖిక పరీక్షలు

45. శిక్షణా సామర్థ్యం ఉన్న వ్యక్తులను సామర్థ్యంలేని వ్యక్తుల నుంచి వేరు చేయడానికి ఉపయోగపడేవి?

జ. సహజ సామర్థ్య పరీక్షలు

46. విద్యార్థుల్లోని నైపుణ్యాలను, అవగాహనను పరీక్షించడానికి తోడ్పడే పరీక్షలు?

జ. నిస్పాదన పరీక్షలు

47. నిష్పాదన పరీక్షల్లోని అంశాలు?

జ. ప్రక్రియ, ఫలితం

48. ఓ విద్యార్థికి, ఓ నైపుణ్యానికి సంబంధించిన వివిధ అంశాల్లో విద్యార్థి సామర్థ్యాలు, బలహీనతలు తెలుసుకోవడానికి ఉపయోగపడే పరీక్షలు?

జ. సమస్యా నిదాన పరీక్ష

49. లోప నిదాన పరీక్షలు అని వేటినంటారు?

జ. సమస్యా నిదాన పరీక్ష

50. ఏ రకమైన పరీక్షలను ఎంతో ప్రమాణత కలిగిన పరీక్షలుగా చెప్పుకోవచ్చు?

జ. ప్రమాణీకరణం చేసిన పరీక్షలు

51. ఏ రకమైన పరీక్షల ద్వారా వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులు, నైపుణ్యాలను, ప్రజ్ఞను ఏ పద్ధతి ప్రకారం మాపనం చేస్తారు?

జ. ప్రమాణీకరణం చేసిన పరీక్షలు

52. ఏదైనా ఓ విషయం గురించి వ్యక్తి అభిప్రాయాలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకోవడానికి వీలైనది?

జ. పరిపృచ్ఛ పరీక్ష

53. అడగాల్సిన పశ్నలను ముందుగానే రూపొందించుకుని నిర్ధిష్టమైన పరిధిలో ప్రశ్నించే పరిపృచ్ఛ?

జ. నియతా పరిపృచ్ఛ

54. ప్రశ్నలు ముందుగానే రూపొందించకుండా సందర్భానుసారం ప్రశ్నలు అడిగే పరిపృచ్ఛ?

జ. అనియతా పరిపృచ్ఛ

55. వేటిని ఉపయోగించి వ్యక్తుల అభిరుచులు, వైఖరులు, అభిప్రాయాల గురించి సమాచారాన్ని క్రమబద్ధంగా తెలుసుకోవచ్చు?

జ. ప్రశ్నావళి

56. ఓ వ్యక్తి కుటుంబ, ఆరోగ్యం, వ్యక్తిగత, సమాచారాన్ని సేకరించడానికి తయారుచేసిన పత్రం?

జ. ప్రశ్నావళి

57. ఓ వ్యక్తి యాదార్థ ప్రవర్తనను నమోదు చేసేందుకు ఉపయోగపడే మూల్యాంకన సాధనం?
జ. జీవిత సంఘటన పత్రావళి

58. ఓ వ్యక్తి ప్రవర్తనా లక్షణాలను ఎంత ప్రమాణంలో కలిగి ఉన్నాడో నిర్ధారించడానికి ఉపయోగపడేది?
జ. అంచనా మాపని

59. ఏ మూల్యాంకన సాధనం సహాయంతో ఔదార్యం, నాయకత్వ లక్షణాలు, సమయస్ఫూర్తి, చాకచక్యం, సహకరించడం వంటి మూర్తిమత్వ లక్షణాలను మూల్యాంకనం చేయవచ్చు?
జ. అంచనా మాపని

60. అంచనా మాపనిలో రకాలు?
జ. 3, 5, 7 పాయింట్ల మాపనులు

61. ఓ విద్యార్థికి నాయకత్వ లక్షణాలు ఎంత వరకు ఉన్నాయో సూచించడానికి ఉపయోగించే మాపని?
జ. మూడు పాయింట్ల మాపని

62. ఓ వ్యక్తి మూర్తిమత్వ లక్షణాలను మరోవ్యక్తి పరిశీలించి నిర్ణయాలను క్రమబద్ధంగా నమోదు చేయడానికి ఉపయోగపడే పట్టిక?
జ. చెక్‌లిస్ట్

63. వ్యక్తి సమాచారం ఓ నిర్ణీత కాలం నుంచి ప్రస్తుత కాలం వరకు క్రమంగా ఉండే పరీక్ష?
జ. క్రమాభివృద్ధి పత్రావళి

64. పాఠశాలలు నిర్వహించే అంతర్గత పరీక్షలకు, బాహ్య పరీక్షలకు మధ్య సర్వర సంబంధం ఉండాలని పేర్కొన్నది?
జ. తారాదేవి రిపోర్టు, 1956

65. తారాదేవి రిపోర్టు ప్రకారం బాహ్య పరీక్షల్లో సాధారణంగా ఎటువంటి ప్రశ్నలుంటాయి?
జ. వ్యాసరూప ప్రశ్నలు

66. తారాదేవి రిపోర్టు ప్రకారం ప్రశ్న పత్రంలోని మొదటి భాగం అరగంటలో పూర్తయ్యే విధంగా ఎటువంటి ప్రశ్నలుండాలి?
జ. లక్ష్యాత్మక ప్రశ్నలు

67. రెండో భాగంలో వ్యాస, లఘు ప్రశ్నలుండి ఎంత వ్యవధిలో పరీక్ష పూర్తి అవ్వాలి?
జ. రెండు గంటలు

68. అభ్యర్థికి ఇచ్చే డిగ్రీపైన అభ్యర్థి అధ్యయనం చేసిన సంస్థ పేరు తెలపాలని పేర్కొన్నది?

జ. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్

69. కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో జరిగే పరీక్ష ప్రశ్నపత్రాలను ప్రశ్న బ్యాంకుల రూపంలో ఎవరికి అందజేయాలి?

జ. యూజీసీకి

70. బాహ్య పరీక్ష విధానం ద్వారా పొందిన విద్యార్థుల ఫలితాలను చూపే యోగ్యతా పత్రాలు వేరువేరు సబ్జెక్టులతో విద్యార్థుల నిష్పాదనను తెలిపేవిగా ఉండాలని పేర్కొన్నది?

జ. కొఠారి కమిషన్

71.ప్రాథమికోన్నత దశల్లో రాత పరీక్షలతోపాటు, మౌఖిక పరీక్షలకు తగినంత ప్రాధాన్యం ఉండాలన్నది?

జ. కొఠారి కమిషన్

72. ఉపాధ్యాయుడు ఎంచుకున్న పరీక్ష ఏ ప్రయోజనం కోసం ఎన్నుకున్నారో అది ఆ ప్రయోజనాన్ని మాపనం చేసినట్టయితే ఆ పరీక్షకు ఉన్న లక్షణం?

జ. సప్రమాణత

73. ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు లక్ష్యాలను ఆధారంగా చేసుకుని, బోధనా లక్ష్యాలను పరీక్షించేవిగా ఉంటే ప్రశ్నపత్రం కలిగి ఉన్న లక్షణం?

జ. సప్రమాణత

74. జీవశాస్త్రంలోని జ్ఞానాన్ని పరీక్షించేందుకు నిర్ధేశించిన పరీక్ష జ్ఞానాన్ని మాత్రమే పరీక్షిస్తే ఆ పరీక్షకున్న లక్షణం?

జ. సప్రమాణత

75. ఏదైనా ఓ పరీక్ష పత్రాన్ని వేర్వేరు ఉపాధ్యాయులు దిద్దినప్పటికి దాదాపు సమానం లేదా ఒకే మార్కులు వస్తే ఆ పరీక్షకుండే లక్షణం?

జ. విశ్వసనీయత

76. ఒకే ఉపాధ్యాయుడు వేర్వేరుసార్లు దిద్దినప్పటికి ఒకే మార్కులు వస్తే ఆ పరీక్షకున్న లక్షణం?

జ. విశ్వసనీయత

77. విశ్వసనీయత ఆధారపడి ఉండే అంశాలు?

జ. 1. పరీక్ష నిడివి 2. మార్కులివ్వడంలో లక్ష్యాత్మకత 3.సరైన సూచనలివ్వడం

78. ఓ వ్యక్తిగానీ, ఎక్కువ మంది వ్యక్తులుగానీ ఏ సమయంలోనైనా ఓ పరీక్ష పత్రాన్ని దిద్దినప్పుడు ఒకే మార్కులు పొందడం ద్వారా ఆ పరీక్షకుండే లక్షణం?

జ. లక్ష్యాత్మకత

79. పరీక్ష పత్రం ఎంపిక చేసుకున్న అన్ని పాఠ్యాంశాల్లోని అన్ని విషయాలను సమగ్రంగా పరీక్షిస్తే ఆ పరీక్షకుండే లక్షణం?

జ. సమగ్రత

80. ఆచరణాత్మకతకు ఉండాల్సిన లక్షణాలు?

జ. 1. నిర్వహణ సౌకర్యం 2. గణన సౌకర్యం 3. వ్యాఖ్యాన సౌలభ్యం

81. పాఠ్య విభాగాన్ని బోధించిన తర్వాత ఉపాధ్యాయుడు రూపొందించుకున్న లక్ష్యాలు నెరవేరింది, లేనిదీ తెలుసుకునేందుకు చేసే పరీక్ష?

జ. యూనిట్ పరీక్ష

82. లక్ష్యాలు, పాఠ్య విషయాలు, ప్రశ్నరూపభార ప్రాముఖ్యత ఉన్న సమ్మేళన పట్టిక?

జ. సమగ్ర పథకం( బ్లూ ప్రింట్)

83. Three dimentional chart అని దేనినంటారు?

జ. బ్లూ ప్రింట్

84. లక్ష్యాధార భార ప్రాముఖ్యత, విషయ భార ప్రాముఖ్యతల సమ్మేళనాలనేమంటారు?

జ. సమగ్ర పథకం

85. పౌనఃపున్య విభాజనంలో దత్తాంశం విస్తరణకు దగ్గరదగ్గరగా వ్యాపించినప్పుడు చతుర్థాంశక వ్యాప్తి?

జ. తక్కువగా ఉంటుంది

86. దత్తాంశాలు సమరూపంలో వ్యాపించి ఉంటే వైషమ్యం ఎలా ఉంటుంది?

జ. సున్నా అవుతుంది